# జమీన్ రైతు

స్థాపకుడు : నెల్లూరు వెంకటరామానాయుడు



మిత్రులు శ్రేయోభిలాషులకు
దీపావళి శుభాకాంక్షలు
రొటేరియన్ డి.సి. హరిబాబు
శ్రీ రాఘవ కాపీయింగ్ సెంటర్
బొన్నం గడ్డ వారివీధి – నెల్లూరు ఫోన్ : 23649


# విజయభాస్కర రెడ్డికి గ్రీన్ సిగ్నల్?

రాష్ట్ర రాజకీయాలలోకి తన ప్రవేశం ఖాయమని కేంద్ర మంత్రి కోట్ల విజయ భాస్కరరెడ్డి ప్రచారం చేసుకుంటున్నాడు. ముఖ్యమంత్రి శ్రీ ఎన్.జనార్దనరెడ్డి కి అంతరంగికుడుగా, ఆయన మేలు కోరే వ్యక్తిగా పైకి కన్పించే

**పి.వి సరేనన్నాడా లేక తానే అట్లా చెప్పుకుంటున్నాడా?**

విజయభాస్కర రెడ్డిలో భాగ్యనగరపు అధికార పీఠంపై ఎప్పుడూ మోజు వుంది. మూడంటే మూడు నెలల్లో ఖాళీచేయాల్సివచ్చిన కుర్చీపై మరొకసారి కూర్చోవాలనే తలంపు ఎవరికి మాత్రం వుండదు చెప్పండి? రెండేళ్ల పాటు కేంద్రంలో మంత్రిత్వం అనుభవించడం కంటే – రెండు వారాలు రాష్ట్రంలో ముఖ్యమంత్రి త్వం పొందడం లోనే మజా వుంటుందన్నది రాజకీయవాదుల అభిప్రాయం. అందువల్లే ఆయనింత కాలం శరీరం ఢిల్లీలో, మనసు హైదరాబాద్‌లో అన్నట్లు గడిపాడు. గడవక తప్పని పరిస్థితికూడా! రాయలసీమలో ఝుంఝా మారుతం వలె ఈదిగొడుతున్న డాక్టర్ వై ఎస్ రాజశేఖరరెడ్డి ప్రభంజనం ముందు విజయభాస్కరరెడ్డి నిలువలేక పోయాడు. రాజశేఖరరెడ్డి లైమ్ లైట్‌లో వున్నంతకాలం తన ప్రభ లోఓల్టేజిలో జీరోక్యాండిల్స్ బల్బ్ మాదిరి వెలవెల పోతుందని ఆయనకు బాగా తెలుసు. అందుకే ఆయన జనార్దనరెడ్డితో చెలిమి నటించాడు. జనార్దనరెడ్డి, రాజశేఖరరెడ్డి లిరువురి మధ్యవున్న స్నేహాన్ని విచ్ఛిన్నంచేయడానికి ఇంటలిజెన్స్ ఐజి శ్రీ అంజనేయరెడ్డి ద్వారా శల్యసారథ్యం

**నాయకత్వం మార్పు అవసరం ఇప్పుడేముంది?**

చేయించాడని కూడా ప్రతీతి. ఆ లక్ష్యం నెరవేరినంతవరకు విజయభాస్కరరెడ్డి తనకు రాష్ట్ర రాజకీయంపై ఆసక్తి లేనట్లే కన్పించాడు. వారిద్దరూ కత్తులు దూయడం మొదలు పెట్టగానే, తన అంతరంగంలోని ఆశలు వెలికి తెచ్చాడు.

రాష్ట్రంలో పార్టీ ప్రతిష్టనానాటికీ దిగజారి పోతున్న దృష్ట్యా, " మీరు వెళ్లి బాధ్యత స్వీకరించాల్సిన అవసరం వుంది." అని ప్రధాని శ్రీ పివి తనతో చెప్పినట్లు విజయ భాస్కరరెడ్డి ప్రచారం చేస్తున్నాడు. ఆమాటలోనే అత్రం ప్రదర్శిస్తే, బెట్టుపోతుందనే భావంతో, తనకు "ఢిల్లీలో మీదగ్గరే బాగుందని, హైదరాబాద్ కు మీరు బలవంతం చేస్తే తప్ప వెళ్లనని" పివితో చెప్పినట్లు కూడా చెప్పుకుంటున్నాడాయన. పివి. తత్వం తెలిసిన వారు అంత సులువుగా విజయ భాస్కరరెడ్డికి గ్రీన్ సిగ్నల్ ఇస్తాడని నమ్మలేక పోతున్నారు. ఆఖరునిమిషం వరకు పివి అంతరంగంలో ఏమి వుందో కనిపెట్టడం హరిహర బ్రహ్మాదులకు కూడా సాధ్యం కాదు. చెన్నారెడ్డి అంతటి వాడు గవర్నర్ పోస్టుకు అపాయింట్మెంట్ ఆర్డర్ చేతిలో పెడతాడనే

**వై.ఎస్. ఊరకే వదలిపెడ్తాడా? సర్దుకుంటాడా?**

ఆశతో తనను కలిస్తే, అంతర్జాతీయ రాజకీయాలు మాట్లాడి, కారెక్కించి సాగనంపిన వాడు పివి. ఆరుగురు ఎమ్మెల్యేలు కూడా స్వంతానికి లేని


కొరవ 10 పేజిలో



# శ్రీ నారాయణవనం రియల్ ఎస్టేట్

శ్రీ పద్మావతి కాలనీ, పొగతోట, నెల్లూరు.

నెల్లూరుకు దగ్గరలో అందరికీ అందుబాటులో

అతి తక్కువ ధరకు వాయిదాల పద్ధతిలో ఇండ్ల ప్లాట్లు నెలకు రూ.200/–ల చొప్పున 25 నెలలు మొత్తము రూ 5000/– మాత్రమే

అథరైజ్డ్ బిజినెస్ ప్రమోటర్:
పి. పురుషోత్తంరెడ్డి ఫోన్27654 పి.పి.
శ్రీకాంత్ భోజన హోటల్
యడ్లవారి వీధి – నెల్లూరు.

మొత్తం ప్లాట్లు 2800
సభ్యులు – 2800

మొదటి నెల బజాజ్ చేతక్,
పన్నెండో నెల హీరో హోండా
ఇరవై అయిదో నెల
బజాజ్ చేతక్

ప్రతినెల డ్రాలో 3 ప్లాట్లు
లక్కీ డ్రా ముగ్గురు
సభ్యులకు తీయబడును

1. పద్మావతి కాలనీ ప్లాట్లు నెల్లూరు పట్టణము కొత్తూరుకు ఉత్తరమున కలవు. 2. ప్లాట్లు విస్తీర్ణము 60×40 సైజు గల 33 1/3 అంకణముల ప్లాటు. వాస్తుకు అనుగుణంగా ప్రతి ప్లాటు కలదు. 3. విశాలమైన రోడ్లు, మంచినీటి వసతి, విద్యుత్, టెలిఫోన్ మరియు దేవాలయము వసతి కలదు. 4. మాకాలనీకి పడమర వైపున సింహపురి పబ్లిక్ స్కూల్ కలదు. 5. సోమశిలకు పోవు రహదారి వున్నందున బస్సు సౌకర్యము ఎల్లవేళలందు కలదు. 6. ప్లాటుకు దక్షిణవైపున 420 ఎకరముల విమానాశ్రయం కొరకు స్థల సేకరణ జరిగియున్నది.

## శ్రీ షిర్డి సాయిబాబా వృద్ధుల సంక్షేమ నిలయము

నెల్లూరు నుండి పొదలకూరు పోవురోడ్డు నానుకొని మునిసిపల్ హద్దు నుండి, మూడు కిలోమీటర్ల దూరప్రాంతమున, సోమశిల రహదారి ప్రక్కన, పడమర ప్రాంతమున, సింహపురి పబ్లిక్ స్కూలు, ఉత్తర ప్రాంతమున, శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయ పర్వత ప్రాంత సన్నిధి ఈశాన్యమున వాస్తుకు వీలుగా నెల్లూరు వెడుప్పే తూర్పు భాగమున నారాయణ వనం పద్మావతీ కాలనీ నివాస స్థలములు. దక్షిణ భాగమున ప్రభుత్వ కేడిమామిడి తోటలు, దానిని ఆనుకొని పొదకూరు రోడ్డు. రోడ్డు ప్రక్కనే 420 ఎకరములలో నిర్మింపబోవు విమానాశ్రయము వీటి అన్నిటికీ మధ్యలో శ్రీ సమర్థ సద్గురు శ్రీ షిర్డి సాయిబాబా మందిరము (షిర్డిలో వున్న బాబా మందిర నమూనాతోటి) భక్తులు నివశించుటకు నలుబది రెండు గదులు శ్రీ షిర్డి సాయిబాబా వృద్ధుల నిలయము భోజన వసతి, వైద్య సౌకర్యము మరియు భక్తి యుత వినోద కార్యక్రములతో మా శ్రీ వారి కాలనీ లో నిర్మింపబడనున్నది.

ఆర్యా, 55 సంవత్సరముల తర్వాత జీవిత శేషమును ప్రశాంతముగా భగవంతుని సాన్నిధ్యములో, గడప దలచిన వారు, జీవిత భాగస్వాములను, కోల్పోయిన ఒంటరివారు, లేక వృద్ధ దంపతులు, రిటైరైన ఉద్యోగులు మేదా సంపత్తి, ధనసంపత్తి, గలిగి యథోచితంగా తమ జీవితాలను బాబా సేవలో గడప దలచిన మహనీయులకు శుభవార్త.

శ్రీ వారి కాలనీ, నారాయణ వనం, పద్మావతి కాలనీ యజమానులు మరియూ, శ్రీ షిర్డిసాయిబాబా వృద్ధుల సంక్షేమ నిలయ సంస్థ, గౌరవాధ్యక్షులు మునిసిపల్ కౌన్సిలర్ అయిన, బి. గంగాధర రెడ్డి గారి, పర్యవేక్షణలో 18.11.91 ఉదయం కార్తీక మాసము, సోమవారమున, ఏకాదశీ పర్వదిన శుభముహూర్తమున భూమి పూజ పవిత్ర గంగా మాతపూజ గావించదలచి భక్తులందరును సదరు కార్యక్రమమునకు, పవిత్ర స్థలమునకు విచ్చేసి ఆశీర్వదించవలసినదిగా ప్రార్థించు చున్నాము. ఈ శుభకార్యము తదుపరి సంస్థ పూర్తి వివరములను మనవిచేసు కొనగలవాడను.

ఇట్లు
శ్రీ షిర్డిసాయిబాబా సేవలో సంస్థాపకులు
వేపూరు వెంకటరమణయ్య రిటైర్డ్ బి.డి.ఓ., శ్రీ ద్వారకానిలయము, జిల్లాపరిషత్‌కాలనీ – నెల్లూరు.

వివరములకు సంప్రదించండి.
బి.గంగాధర రెడ్డి మునిసిపల్ కౌన్సిలర్
మేనేజింగ్ పార్ట్నర్, పద్మావతి కాలనీ, పొగతోట, నెల్లూరు. ఫోన్ : 27654

# శివారెడ్డి పద్యాలు

పెద్దవాళ్లందరిని పారెయ్యలేంగాని
ముఖ్యమంత్రిగార్ని మొండివాళ్లు!
ఎందుకీ ప్రగల్భం యెందుకీ ఆర్భాటం
కుప్పిగంతు లెయకు ముప్పునీకు!

అడుగడుక్కీ పాపం అపాతరోజాల్లో
వంచిపెట్టినావు ప్రతి యొకటికి
కళ్ళుమూసుకొని కాంగ్రెసు టిక్కెట్లు
తప్పు నీది గాదు తరచ రాదు.

## భగవాన్ రమణ మహర్షి

ఎంతోకాలమైంది ఏతమ్ము దర్శించి.
అంతరించి పోయింతలోనె!
మళ్లీ తిరిగి రావమాకు దర్శనమీవ
సకల పాపదమన స్వామిరమణ!

కాకమునకు ముప్పు కైవల్యమిచ్చావు
మర్త్యుల ముముక్షువు మునివి నావు
కవివి నీకు నేమ కాకుండ బొయ్యావ
పనికి రాదు రమణ! పారిపోర్టి

కట్టుకున్న తెచ్చికాషాయ వస్త్రాలు
పూలు పత్రి పెట్టి పూజచేశ
రావాలో మార్చుదవ్వంత గోరంత
అగపెరగ తుండి అంత కంత.

ఇక్కడుంటె కుక్కచావె
కట్టుకున్న భార్య కడతేరి పొయ్యాక
తల్లిదండ్రిరి వితరలివాక
జీతగాడి నీవు జీవచ్ఛవము నీవు
ఇక్కడుంటె యింక కుక్కచావె!

## పానశాల

పరిమళించె నీకె మరికొన్ని దువ్వారు
పానశాల, తెనుగు పాఠకులకు
ఇలోక గొప్పవిందు,ఎంతైందో ఏమైందో
ఖర్చు, శివారెడ్డి! కానియ్యైతే!

## ముఖ్యమంత్రి

కళ్లుమూస్తూ తెరుస్తూ కాలాన్ని నెట్టావి
పైకి పొయ్యేవాక ప్రతిది ప్రాబ్లం
అరుపులోకటె దింతో అయ్యేదిపొయ్యేది
ఏమిలేదు వాకటె యికపికాలు!

అడిగివాడి కల్ల అధికారములు యిచ్చి
పదవు వున్నమటుకు పంచిపెడితె
నీకు పేగిలేదు నీయాజ్ఞకెదురేం
వెర్రి మొర్రి ప్రజలు గొర్రెదాటు

మంచి పెద్దలేదు మర్యాద అసలేం
సెడిపోయింది దేశం చీప్‌మినిస్టు!
ఏమవద్దో చివరకి ప్రజాస్వామ్యమ్ము
కలియ బెడితె మనను కరిగిపోర్టి!

## మర్రి చెన్నారెడ్డి

ఇంత దంత జేసి ఏదేరా అంటావు
మర్రి చెన్నారెడ్డి, మతిస్థిరంలె
యెచ్చిపిచ్చి దీనికేదైన మందిస్తె
సర్దుకుంట్టి ఖర్చునగమునాది!

# జనవాణి

(3పేజీ కొరవ)

ప్రవహింపచబోతున్న ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన రెడ్డి గారికి, విద్యామంత్రి శ్రీ రవీంద్ర రెడ్డిగారికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

– దేవళ్ల దశరథ రామరెడ్డి
అధ్యక్షుడు
రాష్ట్ర గ్రామాధికార సంఘం ,నెల్లూరు.

## స్పాట్ వాల్యుయేషన్ – టీచర్ల సస్పెన్షన్లు !

స్పాట్ వాల్యుయేషన్‌లో తప్పులకు టీచర్లను సస్పెండ్ చేసేముందు . స్పాట్ వాల్యుయేషన్‌లో పరిస్థితులను అధ్యయనం చేయడం అవసరం. ఏడవ తరగతి పరీక్షపేపర్లు దిద్దేందుకు చీఫ్ ఎగ్జామినర్, అసిస్టెంట్ ఎగ్జామినర్, స్పెషల్ అసిస్టెంట్ అనే అధికారులను నియమిస్తారు. అసిస్టెంట్ ఎగ్జామినర్ ఆన్సర్ స్క్రిప్ట్ దిద్దుతాడు. దానిని స్పెషల్ అసిస్టెంట్ చెక్ చేస్తాడు. చీఫ్ ఎగ్జామినర్ ప్రతి 20 పేపర్లలో మూడింటిని ఎన్నుకొని, పరిశీలించి , దిద్దడంలో తప్పులుంటే పిలిచి, సూచనలిస్తాడు. పేపర్లు దిద్దేందుకు, మార్కులు వేసేందుకు అనుసరించవలసిన పద్ధతిని సూచిస్తూ ప్రింట్ చేసిన సర్క్యులర్లు సరఫరాచేస్తారు. అయితే పేపర్లు దిద్దడంలో జరుగకూడని తప్పులు, ఏతప్పుకు ఏ చర్యతీసుకొనేది ఎవరూ చెప్పరు.

స్పాట్ వారానికి మించి జరగదు. ఒక్కొక్కసారి సాయంత్రం 7 గంటలవరకు దిద్దుతూనే వుంటారు. అప్పుడప్పుడూ కరెంట్ పోతుంటుంది. టోటల్లో మార్కులు పోస్ట్ వేసేటప్పుడు టీచర్లు విసిగిపోయి వుంటారు. అతి జాగ్రత్తగా చేయవలసిన ఈ పనికి తగిన ప్రశాంతత వుండదు. అందువల్ల తప్పులుదొర్లుతుంటాయి. రిజల్ట్ ప్రకటన తర్వాత విద్యార్థులు రీవాల్యుయేషన్ అడిగినపుడు ఇవి బయటపడుతుంటాయి. అప్పుడు టీచర్లను శిక్షిస్తారు. దీనికి బదులుగా స్పాట్‌వాల్యుయేషన్‌ను సక్రమంగా నిర్వహిస్తే అయ్యవార్లు అన్యాయంగా బలికాకుండా వుంటారు కదా !

– బి. వెంకట సుబ్బయ్య
రాపూరు.

## సూళ్లూరుపేటకు రాత్రి బస్ కావాలి!

నెల్లూరు ఆర్‌టిసి బస్టాండు నుంచి సూళ్లూరు పేటకు సాయంత్రం 7 గంటల తర్వాత బస్‌లేదు. కనిగిరి నుంచి మద్రాసు వెళ్లే బస్‌లోనో, తమిళనాడు సర్వీసులపైనో ఆధారపడాలి ! ఈ రెండు బస్‌లలోనూ మద్రాసు వెళ్లే జనం ఎక్కువ. వారికి పోను స్థలం మిగిలితేనే సూళ్లూరుపేట ప్రయాణీకులను ఎక్కించుకుంటారు. కొందరు కండక్టర్లు దయచూపి ఎక్కించుకొనా , మూడు గంటలు పైపు నిలబడి ప్రయాణం చేయాల్సివస్తున్నది. సాయంత్రం తర్వాత వెళ్లవలసిన స్త్రీలు , పిల్లలు, వృద్ధులు నరకయాతన అనుభవిస్తున్నారు. నెల్లూరు ఆర్‌టిసి అధికారులు మా అగచాట్లు గమనించి రాత్రి 8.9 గంటల ప్రాంతంలో నెల్లూరు నుంచి సూళ్లూరుపేటకు ఒక సర్వీసు ప్రారంభించవలసిందిగా కోరుతున్నాము.

– కాళహస్తి సుబ్రహ్మణ్యం
సూళ్లూరుపేట

# పంచాంగం

### పండుగలు

తేది 5 మంగళవారము సూర్యోదయాని కి ముందు నరక చతుర్దశి.
తేది 6 బుధవారము దీపావళి అమావాస్య. ధనలక్ష్మి పూజ.

### ముహూర్తములు

తేది 8 శుక్రవారము ఉదయము గంట 8.15 లకు వృశ్చిక లగ్నమున వివాహ, వ్యాపారా రంభములు.

ఆశ్వయుజ బహుళ
నవంబరు నెల :-

తేది 2 శని ఏకాదశి రాత్రి గంట 7.25వరకు
తేది 3 ఆది ద్వాదశి సా .. 6.40 ..
తేది 4 సోమ త్రయోదశి .. 4.50 ..
తేది 5 మంగళ చతుర్దశి .. 4.07 ..
తేది 6 బుధ అమావాస్య .. 4.01 ..

కార్తీక శుద్ధ
తేది 7 గురు పాడ్యమి సాయంత్రం 4.22
తేది 8 శుక్ర విదియ .. 5.16

– స్వయంపాకుల శ్రీనివాసులు ఎం.ఎ.



# శ్రద్ధాంజలి

మా అభివృద్ధికి కారకుడు, మాతండ్రి

## దేవిరెడ్డి రాధాకృష్ణారెడ్డి గారు

26.10.91 తేది స్వర్గస్థులైనారు. వారి ఆత్మశాంతికై భగవంతుని ప్రార్థిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము

## ఉత్తర క్రియలు

9.11.91 తేది శనివారం ఉదయం నెల్లూరు కాపువీధిలోని మా స్వగృహమున జరుగును. బంధుమిత్రులు తెలియ గోరుతాము.

దేవిరెడ్డి రుద్రకుమార్ రెడ్డి – కుమారుడు

భార్య : సుగుణమ్మ    కోడలు : సునీత
కుమార్తె – అల్లుడు : కోటు వాయుసుత – డా ‖ సుధాకర్ రెడ్డి ఎం.డి
మనుమరాళ్ళు : అర్చన, హిమ ,సంయుక్త.

## గ్రీన్‌సిగ్నల్

(మొదటిపేజీ కొరవ)

విజయభాస్కరరెడ్డి ముఖ్యమంత్రిత్వం స్వీకరించమని అడిగి చెప్పకపోతే విస్మయం పొందుతూ తన ప్రచారం విస్తృతమై ఏవిధంగా చేసినా, ప్రస్తుతమున్న అధికారపక్షం వంటి శక్తి మారి పరిశ్రమల వంటి వనరుల పోర్టుఫోలియో లేకుండా విజయభాస్కరరెడ్డి అంతగా చేస్తున్నట్లు ఒక వాదం. చావుకు పెడితే కాని లంఖణానికి రాదనుకున్నారేమో!

అవిభక్త రాష్ట్ర నాయకత్వం మార్పు అవసరం ఏమిటన్నది ప్రశ్న. కాక అయిన్నంటే కరివాడు ఎందరెందరో తెలంగాణా నాయకుల్ని అసమ్మతీయులు ఎంత గోల చేసినా జనార్దనరెడ్డి తనమానాన తాను పనిచేసుకుంటూ పోతున్నాడు. ఏవిలో కూడా ఆయనకు పేచీలేమీ లేవు.

జనార్దన రెడ్డి ని దింపి విజయభాస్కరరెడ్డిని ఎక్కించే ప్రతిపాదనకు డాక్టర్ వై ఎస్ రాజశేఖరరెడ్డి సైతం ఒప్పుకుంటాడని భావించలేము. అదే జరిగితే ఆయన పని పెనంపై నుంచి పొయ్యిలోకి జారినట్లవుతుంది. జనార్దన రెడ్డి తో మాటల విభేదాలు తప్ప రాజకీయంగా రాజశేఖర రెడ్డికి ఎటువంటి ఇబ్బందీ ఎదురుకాదు. విజయ భాస్కరరెడ్డివస్తే రాయలసీమలో అడుగడుగునా సంకట పరిస్థితులు ఎదురౌతాయి. రాయలసీమ ఎమ్మెల్యేలు చేజారి పోయే ప్రమాదం వుంది. తనకను కూలమైన మార్పులైతే ఆయన ఒప్పుకుంటాడు గాని తనకు ప్రతికూలమయ్యే పరిస్థితిలో మార్పు అనవసరం కదా!

అయితే విజయ భాస్కరరెడ్డి నడిపిన రాయబారం ప్రకారం రాజశేఖర రెడ్డికి ఢిల్లీలో విలువైన శాఖతో మంత్రిత్వం ఇప్పించి, తాను రాష్ట్రానికి వచ్చే ఒప్పందం ఏదో వున్నట్లుంది. ఇది రాజశేఖర రెడ్డికి అనుకూలం ప్రతిపాదనే. తాసుత్రయ పడేకొర్కి ముఖ్యమంత్రిత్వం ఆయన నుంచి దూరంగా జరిగి పోతున్నది. అందువల్ల కొంత కాలం తానే దూరం జరగడం ఉత్తమం. పైగా, ఏవి ఎట్టి పరిస్థితులలోనూ ఆయనకు ఛాన్స్ ఇవ్వడు. కొత్తగా వచ్చే నాయకుడిపై అసమ్మతి పెరిగి, క్రిందకు దింపే టప్పటికి ఏడాదిన్నర పడుతుంది. అప్పటికి ఎన్నికలు దగ్గరకు వచ్చేస్తాయి. వాటిలో కాంగ్రెస్‌కు విజయావకాశాలు సున్న అనే సంగతి ఇప్పుడే స్పష్టమై పోతున్నది. ఆ తర్వాత మరి పదేళ్ళకాలం ప్రతి పక్షంలో సీటేగతి. ఆఖరి దశలో పదవి స్వీకరించినా, పార్టీ ఓటమికి కారకుడైనాడన్న నింద పైన పడుతుంది. వీటన్నిటి కంటే, కొంత కాలం ఢిల్లీలో వుండి రావడం ఉత్తమమని భావిస్తున్నట్లున్నారు.

ఏది ఏమైనా రాష్ట్ర కాంగ్రెస్ రాజకీయం రాను రాను రోత పట్టి పోతున్నది. పదవుల కుమ్ములాటలో పరిపాలన అడుగంటి పోతున్నది.

## సింహపురి

(4పేజీకొరవ)

లోకుతెరలలో కాపురం చేయాల్సి వస్తుందేమో!

### 'కళారాధన' కళావార్షికోత్సవం

పత్రి వ్యవసాయరుని కళారాధన చతుర్థ వార్షికోత్సవం టౌన్‌హాల్‌లో అత్యం తవేడుకగా జరిగింది. ముందుగా పాటలు, డాన్సులు, ఏకపాత్రాభినయాలలో పోటీలు నిర్వహించారు. దాదాపు 200మంది ఔత్సాహికులు ఈ పోటీలలో పాల్గొన్నారు. బహుమతి ప్రదానోత్సవాన్ని మాగుంట సుబ్బరామరెడ్డి ప్రజావాహినిని గరళం మ్రింగిన శివుడి మాదిరి భరిస్తున్న తెన్నారెడ్డి పెంచలురెడ్డి అధ్యక్షించారు. నెల్లూరు ఎమ్మీ కుమారి కుడుముల పద్మశ్రీ బహుమతులు పంచారు. వైద్యం శ్రీనివాసరావు, వి. సుధాకర్ ప్రేమచంద్, అల్లూరు రామమూర్తి, గబ్బుపల్లి ఆదిశేషు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. తుమ్మల చంద్రశేఖర రెడ్డి, సీతారామ శాస్త్రి, సురేష్ యాదవ్, మన్నేపల్లి బుజ్జి కూర్లపాటి రంగనాథమోహన్ తదితరులు మాట్లాడారు.

బహుమతులు పొందిన వారి వివరాలివీ :-

ఏక పాత్రాభినయం: ప దయాకర రెడ్డి ( బుచ్చి ), జి. గంగరాజు (మద్రాసు); జానపద గీతాలు: కె.హిమబిందు, ఆర్. గిరిజ; లలిత సంగీతం : బి.వి. శర్మ, కె. హిమబిందు, లక్ష్మిలత; సినిమా సంగీతం: ఎస్ మల్లికార్జునరెడ్డి( పాముూరు) ఎస్. శ్రీనివాసులు ( ) సురేష్; శాస్త్రీయ నృత్యాలు : శిరీష, పి. సరోజ, టి.ప్రకాశ్; రికార్డు డాన్సు లు బాబు అండ్ సరోజ, ఉజ్వల, వందన ప్రసాద్ : బ్రేక్ డ్యాన్సులు : ఎస్. శేష బాబు, కె. సుధాకర్, విస్మృత్యాలు వైవసంత, టి. ప్రకాశ్, గణేశ్.

### శారదా సాహితి శరన్నవరాత్రులు

శ్రీ శారదా సాహితీ సంస్థ ఆధ్వర్యంలో రాయాజీ వీధిలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో శరన్నవరాత్రులు వైభవంగా నిర్వహించారు. చివరి రోజు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన శ్రీ ఎ. శేషకుమార్ డాక్టర్ సివి రామచంద్రరావు, శ్రీ పార్వతీశం లను శ్రీ కెఎస్ రామానుజాచార్యులు సన్మానించారు. ఈ సన్మాన వ్యయాన్ని స్వాగత్ హోటల్ యాజమాని శ్రీ గువ్వల సుధాకరరెడ్డి, శ్రీ ఎ. లవకుమార్ భరించారట. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన శ్రీ వి. రామకృష్ణ టి. నరసయ్య, కుమారి కె.శైలజలకు జ్ఞాపికలు పంచి పెట్టారు. శ్రీ బి. సీతారామ శాస్త్రి సభకు వందనాలు చెప్పారు.

### అంబేద్కర్ మిషన్

అంబేద్కర్ ఆలోచనా విధానం విస్తరింపజేసే ఉద్దేశ్యంతో అంబేద్కర్ మిషన్ అనే సంస్థ ఒకటి నెల్లూరులో ఆవిర్భవించింది. శ్రీ ఒకేపల్లి వెంకట సుబ్బయ్య, డాక్టర్ ఇ.వి చిన్నయ్య ఈ మిషన్ వ్యవస్థాపకులు. కార్యవర్గాన్ని నియమించారు. అధ్యక్షుడుగా శ్రీ జి. పద్మర్మ, వర్కింగ్ అధ్యక్షుడుగా శ్రీ టి. వెంకయ్య, ఉపాధ్యక్షులుగా శ్రీ కె. ఓబు లేసు, శ్రీ కె విజయకుమార్, కార్యదర్శిగా శ్రీ టి.రమణయ్య, సహాయ కార్యదర్శులుగా శ్రీ ఎ ప్రభాకరరావు, శ్రీ కె. వెంకట సుబ్బయ్య, నిర్మాణ కార్యదర్శిగా శ్రీ ఎస్. నరసయ్య నియమితులైనారు.

## కవుల పలుకులు

(4పేజీ కొరవ)

చూపిన స్వతంత్రపు పోకడలు గోచరిస్తున్నాయి.

మనస్సు యొక్క అస్థిర ధోరణిని పట్టి యిస్తుంది ఈ "రోసి రోయదు" అన్న కవి పలుకు. ఈ పలుకును విన్న మనమందరమూ ఉలికి పడతాము. ఉన్నది మాట్లాడితేనే గదా ఉలుకు కలిగేది. మన కందరకూ వ్యక్తావ్యక్తంగా అనుభూత మౌతున్న విషయమే గదా ఇది. ఈ క్షణంలో రోసిన వస్తువు నే మరుక్షణం లో నెత్తికెక్కించు కుంటాము గదా మనం. ఈ మనసిట్లా "రోసిరోయక" ఉన్నదే అన్న మననంతో, చింతనతో, మథనపడే వారే తుదకు ధూర్జటి అందుకొన్న మోక్ష పదాన్ని చేరుకోగలరు.

# ఉత్తర క్రియలు

మాతండ్రి

## జొన్నలగడ్డ మాధవ రావు గారు

ఇందుకూరుపేట.



25.10.91 తేది శుక్రవారం స్వర్గస్థులైనారు. వారి ఆత్మశాంతికై భగవంతుని ప్రార్థిస్తూ

వారి ఉత్తర క్రియలు

4.11.91 తేది సోమవారం పెద్ద కర్మ ఇందుకూరు పేటలో మా స్వగృహమున జరుగును.

జె. వి. రమణరావు

భార్య : లక్ష్మీకుమారి

కుమార్తె – అల్లుడు : నూతల పాటి పద్మప్రియ – వెంకటసాయి శివప్రసాద్

సోదరులు : జె.వి. ప్రసాద్, జొన్నల గడ్డ మురహరిరావు జె. శరశ్చంద్రరావు.

Edited, Printed and Published by N.Dolendra Prasad at Zamin Ryot Press, Nellore OFFSET Printing at Nayagara Books Pvt, Ltd, Nellore